## నేడు ఎమ్మెల్యే వివేకానంద్ నామినేషన్

కుత్బుల్లాపూర్,నవంబర్8: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన నామినేషన్‌ను నేడు వేసేందుకు రంగం సిద్ధమైంది. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి సూరారం కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అక్కడి నుండి పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి సూరారం మెయిన్ రోడ్డు, షాపూర్‌నగర్ మీదిగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ కొనసాగనుంది.

## కుత్బుల్లాపూర్‌లో 9 మంది నామినేషన్లు దాఖలు

కుత్బుల్లాపూర్‌లో బుధవారం తొమ్మిది నామినేషన్లు దాఖలు అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గారావు దులం, మహముద్ మైసెన్, కార్తీక్‌యాదవ్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి రేసూరి చంద్రశేఖర్, విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి చౌదరి గారి స్వాతిక, సమైఖ్యాంధ్ర పరిరక్షణ పార్టీ నుండి కార్తీక్‌యాదవ్ మేకల, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ దొంతుల రమేశ్‌ముదిరాజ్‌తో పాటు ఇండియా ప్రజా బంధుపార్టీ నుంచి తోట సువర్ణ రెండు నామినేషన్లు దాఖలు రెండు నామినేషన్లు దాఖలు చేసిన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు.

# అభివృద్ధి కావాలంటే.. మళ్లీ బీఆర్ఎస్ రావాలి

**● కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

జీడిమెట్ల, నవంబర్ 8: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కుల సంఘాలు, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ లు గులాబీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.

● రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామి రెడ్డి నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీశ్ గట్టోజి, వార్డు మెంబర్ లక్ష్మణ్ గౌడ్, సీనియర్ నాయకులు రషీద్‌ల ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన కిద్మత్ అర్గనైజేషన్, సభ్యులు, క్రీస్తు చర్చ్ సభ్యులు, మౌనిక అండ్ టీంలకు చెందిన 500 మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం గిరినగర్‌లో క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ సమక్షంలో 300 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, సుబ్బారెడ్డి, ఖాజా, సిరాజ్, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, మతిన్, మలాతి, ఈశ్వరి పాల్గొన్నారు.



వెంకట్రామిరెడ్డినగర్‌లో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, చిత్రంలో కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్

● ప్రగతినగర్‌లోని కేజీఆర్ కన్వెన్షన్ నందు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ అధ్యక్షులు అనిల్ కరుటూరి తో పాటు పలువురు టీడీపీ నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ప్రగతినగర్ టీడీపీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీనియర్ కిరణ్ తలసాని, తెలుగు యువత అధ్యక్షులు దీలిప్ వర్మ, టీడీపీ యూత్ కార్యదర్శి గంగాధర్, బాల నర్సమ్మ, కంటెస్టెడ్ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల సురేశ్ యాదవ్, ఆశ నర్సింగ్ రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు మేకల వెంకటేశ్, సురేశ్ రెడ్డి, రవికిరణ్, శ్రీనివాస్, బాలాజీ నాయక్, చిట్ల దివాకర్, గోపాల్ రెడ్డి, జగదీష్ యాదవ్, రాము. ముత్యాలు, భిక్షపతి, అశోక్, శ్రీధర్ గుప్త, సాంబ శివారెడ్డి, స్వామి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌తో సంజయ్‌గాంధీనగర్ యువకులు, నాయకులు

● రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై 150 మంది వీధి వ్యాపారులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు శాలివాహనతో పాటు వీధి వ్యాపారులున్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నాయకులు సిద్దిక్, ఫిరోజ్, ఇస్మాయల్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన సంజయ్‌గాంధీనగర్ యువత**

జీడిమెట్ల, నవంబర్8: బీఆర్ఎస్‌కు యువతతోపాటు అన్నివర్గాల ప్రజలు అండగా నిలవడం పార్టీనాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన పలువురు యువకులు బుధవారం కార్పొరేటర్ మంత్రిసత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఎల్లేశ్, సాయి, శివకృష్ణ, శ్రీనాథ్, వసంత్, ఫణి, సూర్య, కార్తీక్, తేజ తోపాటు మరో వంద మంది చేరారు. కార్యక్రమంలో పుప్పాలభాస్కర్, కిషన్‌రావు పాల్గొన్నారు.

# అన్నివర్గాలకు సహకారం..

ఎమ్మెల్యే వివేకానంద్‌కు వివిధ సంఘాల మద్దతు



విశ్వబ్రాహ్మణ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

జగద్గిరిగుట్ట,నవంబర్8: కులవృత్తులను ప్రోత్సహించడం.. వృత్తికార్మికులకు అండగా నిలవడంలో బీఆర్ఎస్ ముందుంటుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే తనకు సంఘాలతో ఉన్న అనుబంధం విడదీయరానిదన్నారు. బీసీ బంధు ద్వారా నిరంతరం చేయూత కొనసాగిస్తామన్నారు. ఇప్పటికే అందిన సాయానికి తోడు భవిశ్యత్‌లోనూ తగిన సాయం అందేలా చూస్తానన్నారు. మూడోసారి తనను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. తాము ఎమ్మెల్యే విజయానికి కృషిచేస్తామని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు, సభ్యులు తెలిపారు. కమలాకర్, బాలబ్రహ్మాచారి, శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజకరవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

**నామినేషన్ కు తరలివెళ్దాం..**

నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలో మమేకమైన వివేకానంద్‌నే మరోసారి గెలిపించాలని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ కోరారు. నామినేషన్ వేస్తున్న సంధర్భంగా బుధవారం జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్‌లోబీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో సమావేశం జరిపారు. జగద్గిరిగుట్ట వేంకటేశ్వర ఆలయం నుంచి సూరారం కట్టమైసమ్మ గుడివరకు బైక్‌ర్యాలీ ఉంటుందన్నారు. ఇందుకోసం డివిజన్ నేతలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. డివిజన్‌లో ప్రచారం జోరుపెంచేందుకు సహకారం అందించాలని కోరారు. కృష్ణగౌడ్, సయ్యద్‌రషీద్, మారయ్య, హజరత్‌అలీ, ఇందిరాగౌడ్ పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌కే మద్దతు..



ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు తీర్మానపత్రాన్ని అందజేస్తున్న మొండివారు కుల హక్కుల సాధన సమితి నేతలు

జీడిమెట్ల, నవంబర్8: తమ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వివేకానంద్ కేనని మెండివారు కులస్తులు తీర్మానించారు. చింతల్ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో బుధవారం సంఘం హక్కులసాధన సమితి సమావేశం జరిపారు. బీఆర్ఎస్ తమ అభ్యున్నతికి తోడ్పాటు అందించిదన్నారు. మరోసారి కేసీఆర్ నేతృత్వంలో స్థానికంగా వివేకానంద్ గెలుపొందాలని ఆకాంక్షించారు. అనంతరం తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమపథకాల తోపాటు సంఘానికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.సంఘం అధ్యక్షుడు సాయికుమార్, నాగరాజు, హరీష్, నిర్మల్‌కుమార్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం..

దుండిగల్,నవంబర్8: బీఆర్ఎస్ హయాంలోనే ముస్లిం, మైనార్టీల సమగ్ర అబివృద్ధి జరిగిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమనేత మహ్మద్ మక్సూద్ ఆలీ అన్నారు. చింతల్ డివిజన్ పరిధిలోని రోడామిస్త్రీనగర్-ఏ అండ్ బీ బస్తీలల్లో బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**నామినేషన్ ర్యాలీని విజయవంతం చేద్దాం..**

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని సూరారం కట్టమైసమ్మ ఆలయం నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన గులాబీ శ్రేణులు పాల్గొనాలని కార్పొరేటర్ కే.జగన్ అన్నారు. ఈ మేరకు బుధవారం జగద్గిరిగుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన ముందుగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు జగద్గిరిగుట్టలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి సూరారం కట్టమైసమ్మ ఆలయానికి చేరుకోవాలన్నారు.

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 11వ డివిజన్‌లోని కేటీఆర్ కాలనీలో, 7వ డివిజన్‌లోని 191ఎన్‌టీఆర్ నగర్‌లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్, స్థానిక కార్పొరేటర్ వాకలపూడీ రవికిరణ్, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



రోడామిస్త్రీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మక్సూద్అలీ, తదితరులు



జగద్గిరిగుట్టలో కార్యకర్తలతో సమావేశమైన జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్



నిజాంపేట్ ప్రచారంలో డిప్యూటీమేయర్ ధన్‌రాజు యాదవ్, రంగరాయప్రసాద్, కార్పొరేటర్ రవికిరణ్

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు..

- **పేదలకు వరంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్**
- **కుత్బుల్లాపూర్‌లో రూ.91.81 కోట్లు మంజూరు**
- **4316పైగా లబ్ధిదారులకు అందజేత**

కుత్బుల్లాపూర్,నవంబర్8: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం నిరుపేద కుటుంబాలకు వరంగా మారింది. కులమతాలకు అతీతంగా ఇంటి ఆడబిడ్డ పెండ్లి ఖర్చు కోసం లక్షా 16 వేలు ప్రభుత్వం అందించడం ఎంతో మందికి లబ్ధిచేకూరింది. గడిచిన తొమ్మిదిన్నర కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4316 మందికి పైగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద లబ్ధి చేకూరింది. దాదాపుగా రూ.91.81 కోట్లు అందించి ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కింది. ఒకప్పుడు ఇంట్లో ఆడపిల్ల పెండ్లి చేయాలంటే పేద కుటుంబల్లో భారంగా మారేది. ఒకవైపు అప్పులు చేసి కట్నం కింద పెండ్లిలు చేసి పంపివ్వాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు సీఎం కేసీఆర్ అందిస్తున్న లక్షా 16 వేల సహాయం ఇంటి పెద్దన్నలా ఆశీర్వదిస్తూ అన్నీవర్గాల వారికి లబ్ధి చేకూర్చడం పట్ల ఎంతో మంది కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**లబ్ధిదారుల్లో వెల్లువెత్తిన ఆనందం..**

ప్రభుత్వం అందించిన షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుంచి హర్షాతిరేఖలు వెల్లువెత్తుతున్నాయి. ఆడబిడ్డ పెండ్లి కోసం చేసిన అప్పులను తీర్చేందుకు సద్వినియోగం చేసుకున్నామని చెబుతున్నారు. దరఖాస్తు నుండి చెక్కులను ఇచ్చేంత వరకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నేతృత్వంలో తమ కార్యాలయ సిబ్బంది అన్నీ రకాలుగా ముందుండి సమన్వయంతో తమకు సహకారం అందించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తమ అకౌంట్లలో జమ చేసుకునేందుకు వీలుగా సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.